# జీవన వికాస్

(యువజన వికాస ప్రణాళికతో సహా)

రచన – సేకరణ

**జె. శ్రీరఘుపతి రావు**

ఎమెస్కో

# విషయ సూచిక


| | | |
|---|---|---|
| **I.** | **ప్రణాళిక ఆవశ్యకత** | **9 -28** |
| | బృహత్ స్పందన | 9 |
| | ఉదాత్త కార్యక్రమం | 11 |
| | మేధావులారా! మేల్కొనరా! | 13 |
| | సంక్షోభంలో వ్యక్తి కర్తవ్యం | 15 |
| | మహిళా మనోరథం | 17 |
| | నేరాలు–ఘోరాలు–పరిష్కారాలు | 19 |
| | నాయకులారా న్యాయమా ఇది! | 21 |
| | రాజకీయం – అంధవిశ్వాసం | 23 |
| | వికాసం | 25 |
| | బాధ్యత – బాధ్యతా రాహిత్యం | 26 |
| | వైతాళికులు కండి | 27 |
| | యువజన వికాస్ – ప్రణాళిక ప్రత్యేకతలు | 28 |
| **II.** | **ప్రణాళిక నిర్మాణం** | **29–80** |
| | యువజన వికాస్ : మార్పుకై మౌలిక ప్రణాళిక | 29 |
| | యువజన వికాస్ : శిబిర నిర్వహణకు ప్రాథమిక చర్యలు | 42 |
| | శిక్షణకు కనీస అర్హతలు | 43 |
| | అధ్యాపక సమావేశాలు : తాడేపల్లిగూడెం & విజయవాడ | 44 |
| | 'యువజన వికాస్' బహిరంగ విజ్ఞప్తి | 46 |
| | యువజన వికాస్ అంటే ఏమిటి? | 47 |
| | మార్పు ఎక్కడ మొదలవ్వాలి | 49 |
| | యువజన వికాస్ : ప్రణాళికాంశాల సంక్షిప్త వివరణ | 51 |
| | యువజన వికాస్ స్పందన పత్రం | 80 |
| **III.** | **ప్రణాళిక ప్రయోగం** | **81–88** |
| | కాకినాడలో జరిగిన 'యువజన వికాస్' శిక్షణ సదస్సు | 81 |
| | కాకినాడ కార్యక్రమం : స్పందన – ప్రతిస్పందన | 87 |

| | | |
|---|---|---|
| **IV.** | **ప్రణాళిక అంశాల అవగాహన** | **89–130** |
| | ప్రణాళికాంశం – చట్టం | 89 |
| | ఆలోచన శాస్త్రవిజ్ఞానానికే... | 95 |
| | స్వేచ్ఛ – స్వాతంత్ర్యం | 96 |
| | విశాల ప్రకృతితో సంబంధం ఉందా? | 98 |
| | తత్త్వచింతన – వైజ్ఞానిక భావన | 101 |
| | జీవించడమూ నేర్చుకోవడం ఒక్కటే | 104 |
| | వివేకం | 105 |
| | సంబంధమే జీవితం | 106 |
| | అంతరంగావలోకనం | 107 |
| | ధార్మిక మనస్సు – శాస్త్రీయ దృష్టి | 110 |
| | ఆలోచన – దాని నుండి విముక్తి | 111 |
| | స్వీయవైరుధ్యం | 115 |
| | శరీరము, మనసు మధ్య సంబంధం | 117 |
| | భయానికి మూలం అభిప్రాయాలు | 120 |
| | సవాళ్లు – స్పందనలు | 125 |
| | వినోదం | 129 |
| **అనుబంధం** | | |
| | నవ్యమైన జీవితానికి సవ్యమైన అవగాహన | 131–152 |

# I. ప్రణాళిక ఆవశ్యకత

## బృహత్ స్పందన

దేశంలో క్రమంగా పెరిగిపోతున్న అవినీతి సంక్షోభం తారస్థాయికి చేరింది. ఏ మంత్రం, ఏ తంత్రం, ఏ విద్య, ఏ విశ్వాసం, ఏ సంస్థ, ఏ సూత్రం, ఏ వ్యవస్థ, ఏ శిక్షణ ఇంతవరకు సంక్షోభాన్ని నివారించ లేకున్నది. ఇందుకు రెండు కారణాలు గోచరిస్తున్నాయి. ఒకటి, పరిస్థితి చేయి దాటి పోయినంత బలీయంగా ఉండడం, రెండు. చేసే ప్రయత్నంలో ఏదో ఒకరకమైన విభజన దృష్టి ఉండడం. పరిస్థితి ప్రబలం కావడానికి కారణం మనసును శ్రుతిమించిన ధనాశకు, అతి సౌఖ్యానికి, ఏదో పొందాలన్న ఆకాంక్షకు వశం చేయడం. ప్రయత్నంలోఉండే లోపం ఏమంటే, మనిషిని మనిషిని వేరుచేసే గుణం, తెలియని – మోసపూరితమైన– కప్పిపుచ్చుకొనే – నిబద్ధమైన – నిస్వార్థంగా కనిపించే – సూక్ష్మస్థూల స్వార్థం ఇమిడి వుండడం. ఏ ప్రణాళికలో అయినా పైన తెల్పిన ముఖ్యాంశాల పాత్రను నిశితంగా పరిశీలించు కోవలసిన అగత్యం ఉంది.

గత 25, 30 ఏళ్ల అధ్యయనంతో పై విషయాలను గమనించి ఒక సమగ్రమైన ప్రణాళికా సిలబస్‌ని సకలజనుల ఉపయోగార్థం తయారు చేశాను. 'తక్షణం' పత్రికలో ప్రకటించాను. పదిమందితో చర్చించాను. కాకినాడలో రెండు కాలేజీలలో వారం రోజులపాటు విద్యార్థుల ముందు బోధనారూపంలో, చర్చారూపంలో అమలు చేయడం జరిగింది. గొప్ప స్పందన వచ్చింది. దీనిలోని కొత్తదనం కొందరు బాగా గ్రహించారు. మళ్లీ మళ్లీ దీనిపై ఇంకా గోష్ఠి జరపడం అవసరం అన్నారు.

ఇదే సిలబస్‌ని విజయవాడ సమీపంలో మంతెన సత్యనారాయణ రాజు ఆరోగ్యాలయంలో 09.09.2013 (వినాయక చవితి) నాడు సభా పెద్దలు నాలుగు వందలకు పైగా ఉన్న సభలో, రాష్ట్రంలో సిబిఐ జెడిగా పనిచేసి ప్రఖ్యాతి పొందిన శ్రీ వి.వి.లక్ష్మీనారాయణ వారి పిలుపు మేరకు క్లుప్తంగా మనసులు మార్చే కార్యక్రమంగా వివరించాను. దీనిపై వారి స్పందన అపూర్వంగాను, ఆశ్చర్యకరం గాను ప్రకటితమైంది. ఒకసారి 150 మంది ఆసక్తిపరులతోను, మరోసారి 50 మంది కార్యనిర్వాహకులతోను 3 గంటలపాటు చర్చించాం. దీని అమలు వెంటనే ప్రయోగం

చేయడానికి, తర్వాత విస్తృతంగా అమలు చేయడానికి శ్రీ లక్ష్మీనారాయణ నిశ్చయించుకున్నారు. దీనివెనుక వారి సహకారహస్తం, ప్రోద్బల బాధ్యత ఉత్తరోత్తర కార్యక్రమాలలో ఉంటుందని వారి వ్యవహారశైలి, వారి ఆలోచనా ప్రయత్నం స్పష్టం చేశాయి. ఈ నూతన ప్రణాళిక అమలు లక్ష్యంగా కాకినాడ సమావేశాల అనంతరం అక్కడే 'యువజన వికాస్' అనే నామకరణంతో ఒక సంఘాన్ని ఏర్పరచి, సొసైటీస్ చట్టం క్రింద రిజిష్టరు చేయడానికి సిద్ధం చేయడమైంది.

ఈ సంఘంయొక్క ప్రారంభోత్సవాన్ని శ్రీ వి.వి.లక్ష్మీనారాయణ ద్వారా జరపాలని సంకల్పించడమైంది. స్థానిక విద్యావేత్తలను, విద్య సంస్థాధినేతలను, ప్రధాన సలహాదారులను ఆహ్వానించడం జరుగుతుంది. తోడనే ఇదే కార్యక్రమం శిక్షణ–చర్చరూపంలో వారం రోజులపాటు కొనసాగుతుంది.

ఈ బృహత్తర కార్యక్రమానికి స్థానిక ప్రభుత్వ ప్రభుత్వేతర విద్యాసంస్థలవారి సహకారం అవసరం.